



సూక్తులు

సామెతలు,సుభాషితాలు

ఆర్య వాణి








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010004199

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీః

ఆర్యవాణి

గ్రంథకర్త:

వైద్యవిద్వాన్, నారునాగనార్య

కోదూర్తు

శ్రీః

కల్యాణోదంతము.

శ్లో. “వాంఛా సజ్జనసంగమే పరగుణే ప్రీతిర్గురౌ నమ్రతా
విద్యాయాం వ్యసనం స్వయోషితి రతిర్లోకాపవాదాద్భయం,
భక్తిశ్శూలిని శక్తిరాత్మదమనే సంసర్గముక్తిః ఖలే
యేష్వేతే నివసంతి నిర్మలగుణా స్తేభ్యో నరేభ్యో నమః.”

భర్తృహారి.

మహాశయులారా! సుగుణము లనేకవిధములు. వాని తెఱంగు లెఱుంగుట శక్యముకానిపని. సామాన్యముగాఁ బరోపకారనిరతి సద్గుణవర్యమని పేర్కొనంబడును ఏనుఁగుపాదమున సకలజంతువులపాదము లిముడునట్లు పరోపకారమను సద్గుణమున నన్నియు నిముడఁగలవు సకలశాస్త్రసారము పరోపకారనిరతియే యనవచ్చును అది రెండువిధములు భరణరక్షణములని వాని పేరులు అన్నదానాదులఁ గాపాడుట భరణము. ఆపదలనుండి కాపాడుట రక్షణము అని పెద్ద లందురు రక్షకుఁ డనఁగా భగవంతుఁ డొక్కఁడే యని నిర్ణయము అన్నదానాదులఁ గాపాడునట్టి భరణముకూడ రెండువిధము లనవచ్చును విద్యనేర్పి జ్ఞాన మలవడునట్లొనర్చుట సంసారయాత్రకుఁ దోడ్పడుట, యనునవియే యవి ఈ రెండు తెఱంగులందుఁ దొలుతఁ బేర్కొనఁబడినది శ్రేష్ఠము అవి తన్మూలమునఁ నిత

రులకుంగూడఁ దోడ్పడఁ గలదు. విద్యారూపమున భరించు టుత్తమమనుట నిర్వివాదాంశము

విద్యాదానమున నొకఁడ నేకులను బోధింపఁ జాలఁడు. కవిపండితులలో నెవఁడధికుఁడను ప్రశ్నము వచ్చినపుడు కవియే యనవలయును కవి శాశ్వతుఁడు మహోపకారకరణదక్షుఁడు పండితుఁడు కృతిగాక తక్కిన స్థిరసంతానములవలె నున్న చోటనే ప్రకాశించువాఁడు కవి కృతియాపమున నెల్లయెడల నేకకాలమున నుండఁగలఁడు కావుననే "సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్" అని భర్తృహరి తేటపఱచెను కావునఁ గవి శాశ్వతస్థితిగలవాఁడనియు నిత్యతృప్తుఁడనియుఁ దేటపడు చున్నది.

ప్రస్తుత మీ ప్రస్తావమునకుఁ గారణమైన యొక కవిచరిత్రము. కడపమండలమున రాజంపేట యను నుపమండలమునఁ గల కోడూరునివాసముగాఁగల శ్రీయుతులు వైద్యవిద్యాక్షానాయనాగనార్యులు వైద్యవృత్తి జీవనప్రదయగుచుండ నిస్వకుటుంబమునఁ బుట్టినను నిత్యతృప్తిగలిగి భాషాసేవచేఁ గాలముంబుచ్చుచుఁ బెద్దలసంగతి నభిలషించుచునుండు సత్కవిపతంసులు సలక్షణభాషయన్నఁ దలయొప్పి యనుపెద్దలు పెక్కండ్రు క్కమిగిలి ప్రాచీనకవిత్వము నిస్సారమనియు, దానిం బఠించుట వ్యర్థకాలక్షేపమే యగుననియు నొక్కినొక్కి వక్కాణించు నిక్కాలమున సలక్షణభాషతో నాట్యవాణి యను పాత్తమును వ్రాసిరి యతిమొదలగు నియమముల వదలక పాఠకులకు సుబోధకముగా నుండునట్లు గీతపద్యముల సలక్షణభాషతో గ్రంథము నడపఁబడినది అందుఁ దొలి పద్యము

శ్రీమదోంకార పీఠివసించి జగము
లప్రతిహతాజ్ఞఁ బాలించి యాశ్రితాళిఁ
గరుణఁ బెంచిన తల్లి నా కన్నతల్లి
లలిత పరతత్త్వకలిత నేఁ దలఁతు భక్తి.

అని వ్రాసిరి తొలిపద్యము కవి మనస్తత్త్వమును దెలుపు నని పెద్దలందురు దీనిం బట్టిచూడఁగా భక్తిరసప్రధానమగు మనోవృత్తిగలవారని తేలెడిని పరతత్త్వకలిత = అనుటంబట్టి సద్గురువులమూలమునఁ బరదేవి వాస్తవస్థితిఁ దెలిసికొని తద్భక్తి సంభృతస్వాంతుఁ డయ్యెనని తోఁచెడిని కామేశ్వర ప్రాణానాడీ = అను నామమునకు భాష్యమునందు "కామేశ్వరస్య శివకామస్య ప్రాణనాడీ జీవనాడీవ తదుక్తమాచార్య భగవత్పాదైః

సుధా మప్యాస్వాద్య ప్రతిభయజరామృత్యుహారిణీం
విపద్యంతే విశ్వే విధిశతమఖాద్యా దివిషదః,
కరాళం యత్క్ష్వేళం కబళితవతః కాలకలనా
న శంభోస్తన్మూలం తవ జనని తాటంకమహిమా.

అని యున్నది. ఈభావమే పైసమాసము బోధించుచున్నది. ఇకా్కలమున నిదియు విచిత్రమే యనఁదగియున్నది ఇందు నైతికము, మతము, సాంఘికము, రాజకీయము, జిజ్ఞాస, వివిధ విషయములు అను విషయములు చర్చింపఁబడినవి కవిగారి తెలివితేట లాయావిషయముల విచారించునపుడు పాఠకులకుఁ దెలియకపోవు. చక్కనిమార్గమున గ్రంథము సాగింపఁబడినది శైలి మనోహరముగా నున్నది. పుస్తకమంతయు నీతిసార ముగా నున్నది ఈ గ్రంథరత్నమునందు,

సదయుఁడు సుపజ్ఞుఁడున్ బుధసత్తముండు
సరసుఁ డస్మద్గురుఁడు వేద సత్కులుండు
నైన వేంకటకృష్ణ శర్మాహ్వయునకు
నంకిత మొనర్తు మత్కృతి నతులభక్తి.

అని వ్రాయఁబడినది దీనింబట్టి పరికింపఁగాఁ బైన వ్రాయఁబడిన విషయము సత్యమే యని తేలక పోదని నావిశ్వాసము

శివే రుష్టే గురుస్త్రాతా గురౌ రుష్టే న కశ్చన.

అను న్యాయమునననుసరించి గురుభక్తి యున్నఁగాని దేవతాభక్తి యుండదు ఈకవితల్లజునకు గురుదేవతాభక్తి దృఢముగఁ గలదనుట స్పష్టము తైలికులలోఁ గవు లీప్రాంతమునఁ గానరారన్నకొఱంతను వీరు తీర్చిరని యబ్బురంపడుచున్నాను. వీరి ముద్రితగ్రంథములలో నిదియే మొదటి దనుకొనియెదను ఇది చక్కనిపాకమున నలరారుచున్నది ఇంక నిట్టిగ్రంథములం బెక్కింటిని వ్రాసి కడపమండలవిఖ్యాతిని బెంపొందింపఁగలరని విశ్వసించుచున్నాను. పరమేశ్వరి యీకవితల్లజులకు దీర్ఘాయురారోగ్యభాగ్యములం బ్రసాదించుగాక

ఇట్లు విన్నవించు విద్వద్విధేయుఁడు,

జనమంచి శేషాద్రిశర్మ

శ్రీ శ్రీ శ్రీ.

ప్రశంస.

శ్రీయుతులగు నారునాగనార్యవిరచితమగు నీ చిట్టిపొత్తమును సంపూర్ణముగఁ బఠించితిని. ఇందలిపద్యంబులన్నియు గీతంబులు. ఇవియన్నియుం సరళపదభూయిష్ఠంబులై వినినయంతనే, చదివినయంతనే మనంబున కానందంబుం గూర్పఁజాలి యున్నవి. ఇందు సాంఘికము, రాజకీయము, నైతికము, మున్నగువిషయంబులు మానవసమాజశిక్ష కుపయుక్తములుగఁ బ్రతిక్షణము వ్యవహరింపఁదగిన యంశంబులతో నొప్పారుచున్నయవి. ఏ పద్యమున కాపద్యమే నిరుపమానముగ నున్నది. గ్రంథకర్తగారికిఁ గల లోకానుభవము వర్ణనాతీతమనుట యతిశయోక్తి కానేరదు. తాఁ జేసిన ప్రతిజ్ఞను జక్కఁగ నిర్వహించి యీగ్రంథమును బ్రకటించిన వీరి కెల్లరును కృతజ్ఞులైయుండక తప్పదు. చదువుటకును వినుటకును నెట్టివారికైన రుచి పుట్టించు నీపద్యములును, నిందలి లోకోక్తులును స్వాభావికములగు వర్తనంబులును, విషయవిభాగంబులును సాటిలేనివి. నిజముగ నీగ్రంథ 'మార్యవాణి' సార్థకనామధేయమని జంకులేక చెప్పఁగలను. నీతిగ్రంథములలో నియ్యది యగ్రగణ్యమని నాతలంపు సహృదయు లగువార లిద్దానిం బఠించి యానందింతురు గాక! వీరిట్టి లోకోపకారకకృతులం బెక్కింటిని రచింపఁ గల శక్తిగలిగి చిరాయురారోగ్యభాగ్యసమేతులయి యొప్పుదురు గాతనుని జగత్పితను మఱిమఱి నుతించువాఁడ. పాఠశాలలయందు బాలికాబాలకుల కియ్యది పఠనార్హముగాఁ గావించి యీగ్రంథకర్తగారికి గ్రంథనిర్ణాయకసభాసభ్యులు చేయూఁత నొసంగుదురు గాక!

శ్రీలలితావిలాసము
కడప
17-8-1939.

సుధీజనవశంవదుఁడు,
జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మ,
తెలుఁగుపండితుఁడు,
మునిసిపల్ హైస్కూలు, కడప.

మ న వి.

'ఆర్యవాణి' నాకుఁ జిరపరిచితము అది మృదుమధుర పదవిన్యాసాలంకృతము అపూర్వభావసంభరితము సముచిత రసతుందిలము సుశిక్షితశయ్యాసంశోభితము అట్టిచో రస పిపాసువుల కెవ్వరికి వలపు గొలుపదు ? ఇఁక నాయొక్కని మాట యేల ?

నేఁటి దేశపరిస్థితిం గనుఁ గట్టినట్లుచూపుపట్టునను, సంస్కరణమార్గము లుపదేశించు నవసరమునను, నైతికవిష యములు దెలుపు సందర్భమునను 'నార్యవాణి' కాపేరు సార్థకము రాజకీయ-సాంఘిక-మతదురాచారముల నిర్దాక్షి ణ్యముగ ఖండించు నెడల శతారము కొన్ని యెడల వేమన యోగిరచనములు, మఱికొన్నిటఁ గవిబ్రహ్మపోకడలు గను పట్టెడు విషయగౌరవముం బరికించుచో నాబాలగోపాలము కంఠస్థములు గాఁదగిన పద్దెములు పండితులకు వెగటు గాదు. పామరుల విసిగింపదు సర్వజనాదరపాత్రము ఇట్టికవిత లాంధ్ర వాఙ్మాతకుఁ జొక్కంపుబంగరుసొమ్ములు నిరర్థకశబ్దసంకలిత భావకవితానామకాభాసగ్రంథములు "గిల్టు" నగలు.

ఏవంవిధ గుణరత్నఖని—'యార్యవాణి' నామదిం జూఱగొను టేమి వింత ? "స్త్రీరత్నం దుష్కులాదపి"—కదా ! ఇఁక నార్యవాణీగతసకలశుభలక్షణములు నన్ను దానిం బరి

గ్రహింపఁ బ్రేరేచుట సహజము. శిష్యావతంసము, చిరంజీవి యారాధ్యుడును సఫలీకృతగురుమనోరథుండయి, యుభయుల యశోలతిక కింతయూఁత ఆంధ్ర ప్రపంచమునఁ గల్పించె. కాని, కృతికిఁ దగుబహూకృతి సేయ, నసమర్థుఁడ నగు నన్నతఁ డర్థించునది, నేను గృతజ్ఞతాపూర్వకముగ నొసఁగఁదగినది, యొక్క వాత్సల్యపురస్సరాశీస్సే అదియే యతనిపురోవృద్ధికి మూలకందమగు కానుకయై యొసఁగుఁగాత!

జగన్నియంత కృతికన్యకకును, దజ్జనకునకు నాతనికుటుంబమునకుఁ జిరాయురారోగ్యభాగ్యము లొసంగుటయ గాక, కృతికర్తచే నిట్టి వింకను బెక్కులు చేయించుఁగాత!

పాత్తము చిన్నదంచుఁ దల
పోసి త్యజింతురు గొంద, 'తేల యీ
చెత్తలు చచ్చుగీతములు
ఛీ' యని చూడరు గొంద, లెందులన్
సత్తు నసత్తుఁ దేల్చుటకు
సాంతముగాఁ గనుఁగొంద్రు గొంద, లా
సత్తములే రసగ్రహణ
చాతురిఁ గల్గు విమర్శకాగ్రణుల్.

విద్వద్విధేయుఁడు,

వేదము వేంకటకృష్ణశర్మ.

వి న్న ప ము.

దేశీయసోదరులారా!

నాహృదయాభిప్రాయముల వెలువరింప నుద్దేశించి యీ "ఆర్యవాణి" పేర గీతపద్యముల వ్రాసితిని ఇయ్యవి ఆంధ్ర ప్రపంచమున కెక్కుడుగ నుపయోగపడునని విజ్ఞుల యాశీర్వాదమే యైనయెడ నాపురోభివృద్ధికి నియ్యదియే మార్గదర్శకముగా గ్రహింతును. విద్యాబుద్ధులఁగఱపిన విద్వాన్ వేదము వేంకటకృష్ణశర్మగారికి యీమూలమున ఋణవిముక్తి పడయఁ దలఁచితిని మఱియును కావ్యస్మృతితీర్థ కళాప్రపూర్ణ శ్రీజనమంచి శేషాద్రిశర్మగారును, కావ్యస్మృతితీర్థ విద్వాన్ జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారును నాకొనర్చిన విద్యాసాహాయ్యమునకు వారికి సర్వదా కృతాంజలిబద్ధుఁడ నగుటయే గాక యెన్నటికి నాయుపకారము మఱువఁజాలనని మనవి

ఇట్లు,

భాషాసేవకుఁడు,

నారునాగనార్య.

మకాం కడప

ప్రమాధి నిజశ్రావణ శుద్ధ ౧౧ శనివారము.

నమః శ్రీ మాతృదేవ్యై

ఆర్య వాణి

ప్రార్థనాదికము.

శ్రీమదోంకార పీఠివఽసించి జగము
లప్రతిహతాజ్ఞఁ బాలించి ఽ యాశ్రితాళిఁ
గరుణఁ బెంచినతల్లి; నన్ఽగన్నతల్లి
లలిత! పరతత్త్వకలిత! నేఁ ఽ దలఁతు భక్తి!

2

నీవ నేనయి నారూపు ఽ నీవ వెలసి
తఱచిచూడ నభిన్నత్వఽదశ వెలుంగు
నేమహాదివ్యతేజ మాఽత్మీయగమ్య
పథనిదేశంబు నద్దానిఁ ఽ బ్రస్తుతింతు

3

ఉపమలున్నవా! యేమొ నా ఽ కూహ లేదు
కాని భాస్కరకోటి సఽమాన దివ్య
తేజమున వెల్గు నిన్ను నుఽతింపఁ దరమె
మందమతి నైన నాకు శ్రీఽమాతృదేవి

4

నిక్కమగు ప్రేమమెదనె జ । నించుఁ గాని
స్థిరముగాదది చపలతఁ । బరఁగు కతన
నిలుకడం గలభక్తి నీ । దలఁతునేని
మైమఱతు నెట్లు నుతియింతు । మాతృదేవి

5

భుక్తికై వేఁడుకొనలేదు । ముక్తికోఱను
వాంఛ యిసుమంత లేదు నీ । పదసరోజ
మధువునకుఁ దపియించెడి । మధుకరమును
నన్నుఁ ద్వద్భక్తుఁ గృపఁజూడు । కన్నతల్లి !

6

మాయ కనుఁగప్ప నీయున్న । మఱుఁగు తెఱఁగుఁ
దెలిసికొనలేక తడఁబడి । తిరుగు వేళ
భూతమటు వెంటనంటి య । భూతపూర్వ
కరుణఁ గాపాడుదువె! నన్నుఁ । గన్నతల్లి !

7

త్వన్మహామహిమలఁ జాటు । బహుళసృష్టిఁ
గాంచి తనివోక మిగుల న । క్కజమునందు
స్వాంతమును గనె పరవశ । త్వంబు నన్నుఁ
బొగడఁ బూనఁగ వాక్కును । నెగడదమ్మ!

8

మొదట పుట్టిల్లు నెల్లవేల్పులకు, సర్వ
సృష్టికిన్మూల మన్నిటఁ ఽ జెలఁగుశక్తి
ప్రాణిచైతన్యహేతువు ఽ ప్రకృతిరాజ్ఞి
వీవెగా మాతృదేవి నీ ఽ కెన గలుగునె ?

9

పాలలో నేయివలెఁ గానఁబడకయుండి
యింతటంతట మాచెంతనే వసించి
పొంచి డాఁగురుమూఁత లాడించునట్టి
నీజగన్మాయ వర్ణింప ఽ నేరఁ దల్లి!

10

ప్రకృతిమహిమలు దెలియఁ గల్పములె సాల
వనఁగఁ బ్రకృతికతీతవౌ ఽ నినుఁ గనంగ
నెంతకాలము పట్టునో ! ఽ యెవ్వఁడెఱుఁగు
బాలుఁడ జడుండఁ దెలియంగఁ ఽ బల్కవమ్మ!

11

అందఱున నమ్మి నుతియింతు ఽ నంతెకాని
నిన్నుఁ గనుఁగొనుమార్గమ్ము ఽ నెమకఁ గలనె ?
వట్టి నుతులకె నీపదస్పర్శనంబు
సలుపుభాగ్యము గలుగునె? ఽ జనని, చెపుమ!

12

పాంచభౌతికమైనట్టి ప్రకృతిశోధ
నమున మాభావలతలై హిాకములవఱకె
కొనలు సాగెను; దాని మించినఁ గదమ్మ
దివ్యమగు తృప్తిభావంబుఁ దెలియఁగలదు!

13

తానెవండేల పుట్టె జగానఁ జేయఁ
దగినకృత్యము లేవి? బంధనవిముక్తి
మార్గ మెయ్యది? యేది? గమ్యస్థలంబు
సుంత యోజించు నరుఁడె, నిజజాడఁదివురు!

14

ప్రకృతి శోధించి నీసృష్టిపాటవంబుఁ
గాంచి పరవశుఁడయి పుల్కరించుఁ గాన
నీదుభక్తుఁడె! నీకృపా నీరరాశి
మునిఁగి నిరతిశయానందమున వెలుంగు

నైతికము.

బింకమున మీసములు మెలిఽపెట్టి బయటఁ
బులులవిధమున గర్జించు ఽ పురుషు లింట
నాండ్రకడఁ బిల్లులంబలె ఽ నడఁగియుంద్రు
కాముకతకంటె నైచ్యంబుఁ ఽ గలదె తల్లి!

2

సుఖముగా నుండువారలఁ ఽ జుట్టములును
జూడనొల్లరు చెడిపోనఁ ఽ జూచుచుందు
రంతియేఁగాని చేపట్ట ఽ రాదరించి
వీరికంటెను బగతు రెవ్వారు గలరు?

3

మరణశయ్యను దప్పిమై ఽ పొరలువేళ
నొక్కదాయాదుఁ డగపడ ఽ నోపఁడయ్యో!
అసువు లేగినవెంటనే ఽ యాస్తికొఱకు
"కుక్కలంబలె కాట్లాడఁ ఽ గోరుచుంద్రు."

4

పతికి మనసునవర్తించు ఽ సతియె యున్న
నంతకంటెను స్వస్సుఖ ఽ మధిక మగునె?
పెండ్లియనఁ దద్దినంబను ఽ వెలఁదియున్న
నంత కధికంబె? నారక ఽ యాతన లన

5

పెద్దలెల్లరుఁ బల్లెల వీడి నగర
రాజములఁ జేరి; రిఁకవారు బ్రదుకఁ గలరె ?
పరుల వంచించి సంపదఁ బడయుచున్నఁ
గొలఁది రైతులకును మట్టి గొట్టుచున్న

6

కొందరి శిష్యులకడ డబ్బు గుంజుచొరవఁ
దప్ప నైతికపథముల విప్పి చెప్పి
స్వకులజనమును బైకిఁ దేవలయుననెడి
చొరవలేనట్టి గురులు పెక్కురుఁ గలారు

7

తెగినగాలిపటాల రీతిని మెలంగు
స్త్రీలుపాధ్యాయినీత్వము చెంది నేర్పు
విద్యకంటె సదాచారవిధులుఁ గలిగి
యింట నేర్చినవిద్య యెంతేని లగ్గు

8

పురుషులో ! దాసు లతికామమునకు నెపుడు
ప్రమదలో ! బానిసలు నాగరకవిధులకుఁ
గాన నన్యోన్యప్రేమంబు గంగఁ గలిపి
యొండొరుల వంచనము సేయ నుద్యమింత్రు.

9

శాశ్వతానందసిద్ధి వాంఛఁ గలదేని
త్యాగభోగంబులను జీవితతతిని నాత్మఁ
దృప్తి నొందించు చొకక్షణమేని బ్రదుకు
మదియె! జీవితఫలమని / యార్యులండ్రు

10

తీపిఁ గలలడ్డు మితిలేక / తినిన రోగ
మంకురించెడిరీతి చేదైనమందుఁ
బూని సేవింప నారోగ్యమును ఘటించుఁ
బ్రకృతిగతలక్షణము లెంత / వికృతులార!

11

పైపటాటోప వేషాల / భ్రాంతిఁ గొలిపి
జనులఁ గికురించుకాలమ్ము / జరిగిపోయె
నిగమసత్యపిపాసు లీయుగమునందు
వెలువడిరిగాన వంచకుల్ / నిలువఁగలరె!

12

డాబుసరిజీవితంపు బడాయితనము
తమదు పైపసలో లొటారమును జోటఁ
దిరుగు నీనాఁటివైద్యులు / తెవులుగొంట్ల
పాలిమిత్తులు క్రియ నాస్తి / వారియందు

13

కాలవిపరీతమో యేమొ కాని సొగసు
లాఁడి నడిత్రోవలోఁ బోవ లక్ష్యముంచి
మనసు కక్కుర్తిఁ జెందు; నామానవజడు
భార్య నారీతిఁ జూడ నెప్పగిదిఁ గుందు.

14

కంటికద్దము లేక చేఁతికఱ్ఱ సూటుఁ
బూని చనుదుర్గుణాభ్యాసి నైన జనులు
గొత్తలంబులె వెన్నాడి కొల్తు రకట!
వేసమున మోసపోదు రే విజ్ఞవరులు.

15

సుఖము లేడఁగూడ మిత్త్రెక్కి చూడనోపఁ
డాపదలఁ గుందు వేళ దయ్యంబు తోఁచు
మనుజుఁ డుత్తమకక్ష్యఁ గైకొనఁ దలంచె
నేని కష్టమహోదధు లీఁదవలయు

16

పగతు లొనరించు గృత్రిమోపాయములకు
ద్వేషము వహించి కీడుఁ గావించుకంటె
స్వగుణదోషవిమర్శన సలిపి చెడుగు
గాంచి పోకార్పఁ గిన్కవహించుటయు

17

ఓషధులు సత్వములు లేక ఽ యుండుకతన
మానవులు కామ్యకర్మల ఽ మరగుకతన
చిత్రతరరోగములగుముల్ ఽ సెలఁగుకతన
వైద్యులకుఁ జేఁతినిండుగఁ ఽ బనులు గలిగె

18

పలువిధంబుల రోగముల్ ఽ ప్రబలుకతన
తత్త్వ మెఱుఁగనివైద్యుల ఽ ధాటికతన
మానసికదుర్బలత హెచ్చి ఽ మ్రగ్గుకతన
వీరభారత మెల్ల నిర్వీర్యమయ్యె

19

కులట చేరి చెఱచుఁ ఽ గులవధూరత్నాల,
బంగిముచ్చు చెఱచు ఽ బంధుతతుల,
దుష్టమంత్రి చెఱచు ఽ శిష్టులౌ ప్రభువులఁ,
బరమపాపి చెఱచు ఽ వంశమెల్ల

20

అఖిలకార్యకలాపముఽలందు ముందు
లాభసంపాదనము పెద్దఽలకె తలంప;
దానికై సాహసించు పేఽదలకు నెపుడు
తాఁకినన్ మూఁతిగాలుట ఽ తప్పనిసరి

21

చిలుముగలవారు ప్రజలకుఁ జేయుకీడు
లనుగతంపుఁ బ్రమాదములట్లు దోఁచు;
అనదలజ్ఞతఁ జేయుకార్యములొ? యోర్వ
రాని యపరాధములు గాఁగఁ గానిపించు

22

వేఁకువనె బొంకినఁగాని పీడిరాదొ?
కొట్టు తాళము కిల్లల గుట్టలగుచు;
ననృతభోజ్యము వాణిజ్య మాశ్రయించి
కోటిఁ గూర్చిన నేమి? ప్రాజ్ఞులకుఁ దగునె?

23

బొంకులకుఁ దావు, వంచనములకుఁ జేరు,
అనయములకిల్లు, ద్రోహాల కాటపట్టు,
నఘములకుఁ బాదు, దుర్నీతి కాస్పదంబు,
వలదు ఋజుమార్గవర్తికి వర్తకంబు

24

కులట యెఱుఁగఁ గలదె? కులసతిమర్యాద;
పిశునుఁ డెఱుఁగఁ గలఁడె వేదబాధ;
చవట యెఱుఁగఁ గలఁడె శాస్త్రజ్ఞవిజ్ఞత;
నల్పుఁ డెఱుఁగఁ గలఁడె యధికుశక్తి.

25

తర్కమునఁ గర్కశతఁ జూపి ! తప్పుమించు
పరమభక్తులు లేరని ! బిరుదుఁ గాంత్రు
నోరుఁగలవారు, సాధుల ! కూసుఁబేరు
లేదు, వాచాచమత్కృతి ! లేనికతన

26

సహజసద్గుణసముపేత ! జనుని నిత్య
వర్తనంబుల మార్పాటు ! వఱల దెపుడు;
జగము నాహ్లాదమున ముంచు ! చలువ తేని
శీతలత్వంబు మార్పాటుఁ ! జెందఁ గలదె ?

27

అమృతసంసర్గమున విస ! మమృతమగును,
పాలఁ గలిసిననీరును ! బాలె యగును;
భ్రమరమును జేరఁ గీటంబు ! భ్రమరమగును;
సజ్జనుని గూడి ఖలుఁడును ! సజ్జనుఁడగు

28

దేశద్రిమ్మరియయి ప్రవర్తించి, మిగుల
సుగము మరిగిన సోమరేపగిది మేను
వంచి పనిపాటులను నొనరించఁ గలుగు;
నరయ నాబోఁతు సేద్యాన ! కర్హమగునె ?

29

పాడుపడి పూజలేనట్టి ప్రాఁతగుడుల
వంకఁ జూడరు, క్రొత్తదేవళము లెన్నొ
కట్టనెంత్రు జనుల్ వివేకంబుఁ దొఱఁగి;
క్రొత్త యొక వింత ప్రాఁతయు రోఁతగాదె

30

ఎవ్వఁడేనొక్కఁ డొకత్రోవ నేగ నదియ
యందఱకు "రాచబాట" యౌ చందమరయ
"గొఱ్ఱెదాఁటు"నిపించు నీబుఱ్ఱలేని
వారు జగతిని బరిహాసపాత్రులె కద!

31

పడియఱుఁగ నాల్గుదిక్కులఁ బడిన నీం
మందె చేరెడుపగిదిఁ బ్రజాళిధనము
పరమధని బొక్కసమునక వచ్చిచేరు;
మఱల దది పడియు జలమును మఱలనట్లు

32

మిటుకులాఁడుల బడిఁ జెప్పుమిషను తమదు
జనపదంబులఁ జేరిచి స్థానికాధి
కారు లొకకొందఱాత్మీయ కామతృప్తిఁ
దీర్చుకొనఁ జూతు రవినీతి తెరువువట్టి.

33

రొక్కమును గోకలును సొమ్ము । లొక్క మొగిని
దెచ్చి యిచ్చినఁ బ్రేమంబు । వచ్చి దూఁకు
నడ్డుమాటాడి లేదన్న । యంతమాత్ర
ప్రణయరసమింకు రమణుల । మనములందు

34

జీవయాత్రకు జీవి భు । జింపవలయుఁ
గాని భుక్తికై జీవింపఁ । బూనరాదు
నేఁటి నాగరకాహా । రనియతు లకట !
కొంతకాలంబునకె జాతిఁ । గూలఁద్రోయు

35

మైత్రి కల్గినయప్పటి । మంచిపనులె
పగయ గల్గినఁ దప్పులై । పరిణమించు
నట్టియెడఁ గూడ ధీరుఁ డా । త్మాపరాధ
తతి విమర్శించుకొని సత్ప । థమున నడచు

36

శక్తికిందగు కార్యంబె । సలుపవలయుఁ,
దలకుమించినపనికి య । త్నంబు చేయఁ
బాటుమిగులును గార్యంబు । భంగ మొందు
స్థలము మించంగఁ గాలును । జాఁపరాదు

37

అలఁతు లాత్మావసరములు గలుగువఱకె
చెలిమిసలుపుదు రాపైనిఁ బలుకరింత;
ఘను లవిచ్ఛిన్నతైలధార నుపమించు
చెలిమి యొనరింతు రెడరులఁ గొలఁగిచనరు

38

పలుకుబడిఁగల పెద్దల పంచఁ జేరి
దీనులర్థింప వినరేమి తెగులా? వారు
బధిరులో? జడమతులో? దుర్వారగర్వ
ధూర్వహులో! వారికేదిమందు తోఁచదెందు !

39

సతులసుతులను బాంధవజనము నెల్ల
దేశదేశాలఁ దిరిగి సాధింపవచ్చుఁ
గాని కనఁగలమే యేకగర్భజనితు
లైన భ్రాతల నేదేశమందు నేని

40

వనములూడ్చు పరశుజీవి, పసులఁ జంపు
ఖడ్గజీవియు, బహుళ భోగములఁ గాంచఁ
బండితాగ్రేసరులు బరపిండనిరతు
లగుచు నడలుట, నీకు సహ్యంబె? తల్లి !

41

భక్తి యుండిన లేకున్నఁ బైకి నమ్ర
లయి చరింత్రు ధనాఢ్యులయెడఁ బ్రజలు
మిండ దొంగలచేఁ జిక్కి మిడుకువాఁడు
బిక్కమొగమున దండము బెట్టునట్లు

42

వదరుపోతులు కార్యాలపట్ల వ్యర్థు
లంచు నెఱిఁగియు వారివాక్యముల తీపి
కెంతయును ముగ్ధులయి విశ్వసింతురౌర!
మొఱఁగ నేర్చినకుక్క తాఁ గఱువఁ గలదె?

43

చాలు విసమగు శూరుఁడౌఁ బంద హితుఁడె
యహితుఁడగును కృతజ్ఞుఁడు నగుఁ గృతఘ్నుఁ
డొప్పుఁ దప్పగు దుష్కాల మొదవెనేని
కాలగతిఁ ద్రిప్ప నెవ్వాఁడు కర్త! తల్లి!

44

దొడ్డవారెల్ల ధర్మవిద్రోహమతులు
సన్నవారెల్ల నర్ధచంద్రప్రయోగ
పాత్రులు కులక్రమాగతపద్ధతులను
గలుగువార లనాగరకులు ధరిత్రి!

45

చెలిమిఁగలయప్డు మిత్రుని ఽ చిత్రపటము
సమ్ముదంబిచ్చు; నాతండె ఽ శత్రుఁడైనఁ
జెత్తకంబౌను బీడు తఽచ్చిత్రమౌర!
నరుమనోవృత్తి యెంతయఽబ్బురమొ? కనుఁడి!

46

కోఱమీసలు మిడిగ్రుడ్లు ఽ గుంతనాసలు
దనరు నయ్యలచేతి కఽద్దంబువలయు,
దేహసౌందర్యమే ప్రసిఽద్ధి యనఁదగునె?
సద్గుణశ్రీ దనరకున్న ఽ జనునకెందు!

47

తమ్మిపూదేనెతీఁపి చెంఽతనె మెలంగు
కప్ప తెలియునె? యెచటనో ఽ క్రాలుతేటి
తెలియుఁగాక మహాఽత్ములఽదివ్యమహిమ
దూరగతులట్లు ప్రాంతస్థు ఽ లారయుదురె?

48

గడుసుఁదన మేలుబడియు రోఽక్కంబుకలిమి
యందఱ గులాములను జేయు ఽ నౌర! తనకు
వ్యక్తి గతమగునమ్రత ఽ వట్టి దనుచుఁ
దెలియునాతండె మతిమంతుఁ ఽ డిలను దల్లి!

49

సాధు లోకలక్షమందిరమ్మేన్ సత్రమంద
కలిసిమెలసి వసింత్రు, భూకాంతు లిర్వు
రీ విశాలావనిన్ నివసింపఁ జాల
రార! పేరాస దీనికిఁ గారణంబు

50

పొట్టఁ బొడిచిన ముక్క లేనట్టివాఁడు
చచ్చుగీతాలు నాల్గిడ్చి సంతరించుఁ
బండితుల మెప్పుఁ బత్రికావళి ప్రశంసఁ
బయిగఁ బెద పెద్దబిరుదు లోపాట్లవేల ?

51

కనినమాత్రన భావలతను నిగిర్చి
ననలువెట్టించి మోహవాసనలఁ బెంచి
తగులుపుట్టించి తమకమున్ నెగులుఁగూర్తు
రార! నేఁటినవీన శృంగారవతులు.

52

అంకుతనముసేయ రాదంచుఁ దమగ్రంథ
ములను నీతిసూత్రములను గిలికి
సానులింటఁబంచఁ జవటలవలెఁ బండు
కవులనీతు లెట్లు గడలఁ ద్రొక్క.

53

నా యెఱింగినవఱకు న।జ్ఞానమునకుఁ
గారణము కామమే గాన । సూరివరులు
దాని కెడమీరు తమహృదం।తరములందు,
అట్టివారె కదా! సుఖం। బధిగమింత్రు

54

నాఁడునాఁటికి బలసిన । నాగరకము
నేర్పె దిసమొలతత్త్వము । నేఁటి ప్రజకు
మఱియుఁ గొన్నాళ్ళ కాదిమ।మానవులటు
లెసఁగ సృష్ట్యాదికాలమే । పొసఁగునేమొ ?

55

పేరు పెంపును గన్నట్టి । పెద్దవారు
తప్పులొనరించి యవ్వాని । నొప్పులట్లు
పలుకుబడి నేని ధనమేని । వ్యయ మొనర్చి
సవరణము సేయుదురు చట్ట।సమ్మతముగ

56

మనసుకంటెను ద్రుతగతిఁ । జనును దుర్య
శమ్ము, సద్యశమనిలమ్ము । సరణి వ్యాప్తిఁ
జెందుఁ, గాన వివేకి యో।జించి దీని
మనసు నిర్జించి విహరించు । మారుతమున.

57

శ్రీయుతుండైన గుణియైన శిష్టుఁడైన
గురులచేఁ గ్రమశిక్షఁ గైకొనఁడయేని
సద్యశోవృద్ధులను బొందఁజాలునొక్కొ,
పండునే? మేకుడింపక పనసపండు

58

తెలియఁదగిన విబుధులచేఁ దెలియుటొకటి,
తెలిసినవి యాచరించి వృద్ధిఁ గనుటొకటి,
తెలిసికొన్నవి ప్రజకు బోధించుటొకటి;
యవి ప్రజాహితకృతులంచు నెన్నఁదగును.

59

గ్రంథ మంకితముం గొనఁ గలనుదోఁచి
దేవుఁడే మ్రోల నిలఁబడి దేవులాడఁ
గవికి వాంఛింపఁ దగినది కలదె! యొండు;
నెందుకిఁక యైహికేచ్ఛాబ్ధి నీఁదులాడ!

60

ఉన్నతాశయపరిపూర్ణుఁ డొక్కవేళఁ
జిక్కులన్ ద్రొక్కినన్ దొల్గి చేవ చెడఁడు;
అగ్ని తలక్రిందు లైనంత నతనిజ్వాల
లెట్లధోముఖములగుఁ బైకెసఁగకుండ!

61

ఎందఱున్నను గోరిన । వెన్నియున్నఁ
దల్లి లేకున్న లేనట్లె । దక్కినవియు
నోర్వరానిది మాతృవి । యోగచింత
బాల్యమున నెక్కుడుగ నెట్టి । వానికేని

62

ధనమదాంధు లొకండొక । ళ్ళను దురాశఁ
జంపి యుద్యోగితతికి లం । చంబులిచ్చి
నెలమి సతితోడ సుతులతోఁ । గులుకుచుండ
ననద నిరుపేద యురిశిక్ష । యనుభవించు.

63

హిమనగోన్నతభావము । లమరధునికి
సాటియగు పావనత సుమ । సదృశమనము
శారదా కౌముదీకీర్తి । భారతీయ
పుణ్యసతులకుఁ బెట్టని । భూషణములు.

64

ఆటవెలఁదుల హావ । భావాదికములఁ
గాంచి మెయి పొమ్మసిల భక్తి । కలన నట్టు
లాయెనని యన్యు లెంచున । ట్లభినయించు
పెద్దలకుఁ గలభక్తి డాం । బికము గాదె!

65

వ్యాధిఁ దవిలినతరువాఁత ఽ నౌషధములు
దెఱపిలేకుండ దిగమ్రింగి ఽ త్రేఁచుకంటె
వ్యాధి వారించుటకుఁ దగుఽనట్టి విధుల
నెఱఁగి జాగ్రత్తఁగొంట యెంఽతేని లగ్గు!

66

పెద్ద వేదాంతులమని పేఽర్వెట్టుకొనియు
బ్రహ్మమునుగను జతనంబు ఽ వదలి తమదు
జ్ఞాన మితరులకన్నట్లు ఽ జడులఁ గఱపఁ
ద్రిమ్మరుదు రూళ్ళఁ బడి యుదఽరమ్ముకొఱకు

67

కుత్తుకలుగోయు ద్రోహులు ఽ కొఱఁత లేని
నిత్యసంపదలను గల్గి ఽ నెగడుచుందు
రన్యహితకృతికారకు ఽ లంతులేని
తీవ్రదారిద్ర్యపీడలఁ ఽ దేలుచుంద్రు

68

త్రాగుఁబోతుతనంబునఁ ఽ దానె తెచ్చి
కొనిన బీదఱికమునకుఁ ఽ దనకుటుంబ
మెల్ల ప్రతిబింబమై కూలు ఽ టెఱుఁగఁ డకట!
పాననిరతుఁ డతనికంటెఁ ఽ బశువు మేలు.

69

ప్రకృతిధర్మాలఁ దప్పక ♦ పశువులెల్ల
నడుచుకొనుచుండ మతిఁగల్గు ♦ నరులు పాడి
దప్పి నడయాడ నేమనఁదగును నేఁడు;
పసులకడ నీతిగ్రహియింపవలయు జనులు.

మ త ము.

శాంతిచేఁ గిన్కఁ జెల్మిచే ఽ శాత్రవంబుఁ
బ్రేమచే హింస సమతను ఽ విషమబుద్ధి
సత్యమునను నసత్యంబు ఽ జగతియందు
గెలువవలెనంటయే మహాఽత్ములమతంబు

2

కామినీకాంచనంబులఁ ఽ గడకునెట్టి
మునుపు మతగురువులు లోకఽమునఁ జరింప
నేఁటి మతపీఠకర్తలు ఽ బోటి లేక
నిదురవో లేరు ధనతృష్ణ ఽ నిలుపలేరు

3

తప మొనర్చుట బ్రహ్మాపఽదమ్ముఁ గనుట
జగదవనకృతి సలుపుట ఽ సత్యదీక్షఁ
గలిగి విధ్యుక్తధర్మముల్ ఽ నిలుపు ద్విజుల
చరణరేణువుఁ దాల్తు నా ఽ శిరమునందు

4

ప్రేమసంపూర్ణతకుఁ ఽ బరిణామమైన
త్యాగసంసిద్ధి దానిచే ఽ నగుముదంబుఁ
గనినధన్యుని కిఁక వేఱ ఽ కనఁదగినది
లేదు లోకత్రయమ్మున ఽ లేదు! లేదు!

5

సకలశాస్త్రాచరణము లాత్మశాస్త్రపూర్ణ
హృదయులకుఁగాక నిష్కామపదము వెలుఁగు
నమ్మహాత్ములకేల? మంబాతురులకు
గాక! యారోగ్యవంతులకా? తలంప!

6

ఈషణాత్రయము నొకింత యీఁగలేరు
ఏననెడిమమత రవంత మానలేరు
సత్యమార్గానఁ గాసంత చనఁగలేరు
పెద్దలని యిట్టిరను గౌరవింపవలెనె?

7

దైవమును నమ్మి సత్యతత్త్వము గ్రహించి
జీవితాబ్ధి స్వయంకృషి నావచేత,
దాఁటఁబూనినవాఁడు కృతార్థుఁ డగును,
గాని పరులను నమ్మినఁ గాఁడు కాఁడు

8

సకలశాస్త్రజ్ఞుఁడే నభిజాతుఁడేని
శీలయుతుఁడేని యోగియే క్షితిపుఁడేని
మనుజుఁ డెవఁడేని స్వకృతకర్మఫలమిందు
నందుఁ గుడువక తప్పుకోనగునె సుంత!

9

దైవకృపకింత వర్ణభేదమ్ము లేదు,
తపను నెండకు జాతిభేదమ్ము లేదు,
తెమ్మెరకు స్పర్శఁ గులవిభేదమ్ము లేదు,
సమతయనునది సృష్టినైజమ్ము సుమ్ము !

10

సత్యధర్మదయాదిక సద్గుణములు
లేనియాతండె యస్పృశ్యుఁడౌ నిజంబు,
అవియ గల్గిన నస్పృశ్యుఁ డైనఁగాని
గౌరవార్హుఁ డటందురు సూరివరులు !

11

మనపురాణములందలి మానులకును
వారి గుణకర్మశక్తుల వలనఁ గాక
వంశములఁ బట్టియా? గౌరవంబు గలిగె,
వంశమా గొప్ప? గుణకర్మవర్జితులకు

12

ఎరువు, పెండి, చెత్త మురికి నీరును గాలిఁ
గొంచు కుజములీవె మంచిపండ్లు
దుర్విధానములను దొలఁచియట్టులె చూపు
సత్యధర్మములను సన్మతంబు.

13

అరయఁగఁ బ్రలాప సన్నిపాతార్తుఁబోలె ?
నిచ్చవచ్చినయట్లు వాచింపఁజాలు
మనపురాణములెట్లు సత్యనికషమున
వన్నెకు౯ నిల్చి శాశ్వతత్వంబుఁ గాంచు

14

కర్మపరుఁడౌట నరునకు ధర్మమంచు
గీతలాడినసుడిఁ దిలకింపలేక
యింగితము వీడి పరులకు లొంగి స్వేచ్ఛఁ
జంపికొని భారతీయులు జడతఁ గనిరి

15

కర్మపరుఁడౌఁట నరునకు ధర్మమనుట
భారతీయులు భావించి బహుళదీక్షఁ
దాల్చి వెనుకడుగిడక యుత్సాహశక్తి
నడుములు బిగించి పనిసేయ నుడుగుఁ జెడుగు

16

ధార్మికాత్ముని విమలచైతన్యశక్తి
విశ్వమున కుపకృతులు గావించుకొఱకె,
ప్రకృతిచే దత్తమయ్యె నాపని ఘటింపఁ
బడనిచో సృష్టి దుర్వ్యధాభరముఁ దాల్చు.

17

విషమమతులకుఁ గలమత । భేదబుద్ధి
విశ్వమతసమ్మతుల కెట్లు । వెలయఁ గలదు,
వేరుపడి, యుప్పుపులుసును । గారముఁ జవి
గూర్చునే యొక్కటిగఁ జేరి । కూర్చుఁగాక!

18

సంసరణవార్ధి దాఁటుట । సాధ్యమనుచు
వెట్టివేదాంతులను చుంట । వినెదు పిఱికి
వారు సులభంబుగాఁ గా । విబట్టఁ గట్ట!
సృష్టికర్తతలంపు లీ । డేలు లెట్లో ?

19

ఆత్మశిష్యోద్ధరణమార్గ । మరయలేమి
బాదపూజలు గాన్కలు । వార్షికములు
గైకొనుటతోడ నే దృష్టిఁ । గాంచు గురుల
వలనఁ గులముల కెట్టి లా । భంబుఁ గలదె?

20

ముష్టివాఁడైన వేదాంత । ములను దెలుపుఁ
బాటలను బాడి జీవించు । భరతదేశ
మందు నాధ్యాత్మికాకాంక్ష । యడఁగి నేఁడు
వృద్ధినింగాంచె నైహిక । బుద్ధి మిపుల

21

పడుచుంబిల్లలకోసమో ఽ కడుపుకూటి
కోసమో క్రీస్తుమతమును ఽ గొనఁ దలంత్రు
కాని యేమతమునలేని ఽ ఘనపదార్థ
మచ్చటనె పుట్టెనని యెవ్వఁ ఽ డాసఁగొనును

22

క్షేత్రవాసులు భక్తులఽచెంత నెన్నొ
పేరులంబెట్టి సుంకముల్ ఽ వెఱికి, లోని
కంపుదురలంకృతాశ్మము ఽ లరయుకొఱకు.
వెలపడంతులె? దేవతా ఽ విగ్రహములు

23

ధనము పేర్వెన్నుఁ జేరాస ఽ దాట్లువేయు
మిండతల గాలిసోఁకిన ఽ మేన్గగుచ్చు
లోకహితబోధనములన్న ఽ మూకభావ
మమరు నీనాఁటిమతగురుఽసమితి కకట!

24

అబ్జమిత్రోదయాస్తమఽయంబు లెపుడు
నాయువు హరించి చనుచుండు ఽ టరయ లేరొ?
తలఁచికొన్నంత నేల సత్కార్యవితతి
సలుపకయె జాగుచేయుదు ఽ రిలను బ్రజలు.

25

విశ్వమానవకల్యాణ ° విభవమునకుఁ
బొంగి పొరలు ప్రజాహృదం ° భోజమధువు
విమతతాపోపశాంతిఁ ° గల్పించు వేళ
భిన్నకులకక్ష లెంచుట ° వెఱ్ఱితనము

26

బొడ్డువాఁకిన గడ్డాల ° పోడవుగాక
శమన కింకరులట్లు దం ° డములతోడ
బలిసి తిరుగాడు తాఁటదో ° మ్మలచరిత్రఁ
దడవఁ బనియేమి? మాయాత్రి ° దండులగుట

27

జగమునఁ గల్గు మతముల ° సారమిద్ది
యంచెఱుంగక ప్రతిమతో ° మందు వ్రేలు
పెట్టి చవిఁజూడఁ దలఁచిన ° నిట్టిభవము
లెన్ని కావలె? తత్త్వమిం ° కెపుడు గనుట?

28

ఎంత భౌతికవాద మే ° నెదురునిలిచి
పోర నాధ్యాత్మికరహస్య ° బోద్ధ యెఱుఁగుఁ
దెలిపి యెఱుఁగని తత్త్వోప ° దేశకలన
నయపథంబున జనులను ° నడుపునతఁడ.

29

సంశయవ్యాధిపీడితుఁ । జక్కసేయు
నౌషధముగన్న సద్వైద్యుఁ । డగపడండు
కాని కాలమె యావ్యాధి । కడపుమందు
దానిఁ గనుఁగొన్న వెజ్జన । దైవ మొకఁడె!

30

చిత్తమునఁ గోరినవియెల్లఁ । జిక్కకునికి
జీవసాధననిర్మితి । చెలఁగకునికిఁ
బలుశ్రమము లోర్పుశక్తిని । బడయకునికి
నడలి లోకమ్ము దైవమ్ము । నాశ్రయించె.

31

సృష్టిలోఁ దొల్త మానవుల్ । క్రిములువోలెఁ
గనఁబడినవేళ మతభేద । మనఁ దెలియదు
నాఁడునాఁటికి బలిసిన । నాగరకము
ఋతము గడఁద్రోచి మతభేద । మతకరించె!

32

కామసంతృప్తికొఱకయి । గణికలకోల
మేర్పఱచి వారియాటల । నెలమిఁ గనుచు
నిండ్ల నిల్లాండ్ర మఱచుట । హిందువులకు
సిగ్గు చే టార్యసీమకుఁ । జెడనిమచ్చ

33

లోకవృత్తముఁ గనుఁగొను ఽ లోభముడుగుఁ
ద్యాగమునుగాంచు భక్తివిఽధాన మెఱుఁగుఁ
గష్టసుఖముల ననుభవఽకలనఁ దెలియు
మనుజుఁ డిఁకఁ దీర్ఘయాత్రలఁ ఽ గనని దేమి ?

34

మతమటంచుఁ గులక్రమాఽగతమటంచు
విగ్రహంబులకడ జంతుఽనిగ్రహంబు
బలుల పేర నొసర్తురు ఽ పామరజను;
లదియ శాస్త్రోక్తమని యందు ఽ రార్యవరులు !

35

జంతుబలిఁగోరు మతమొక ఽ సాధుమతమె !
భిన్నకులతత్త్వ మతమొక ఽ ప్రేమమతమె !
అవినయము రేఁచు మతమొక ఽ యార్యమతమె !
మతము గాదది పాషండ ఽ మతము గాని

36

మామతమె గొప్ప దన్నిధఽర్మములకుదురు
ఇతరమతధర్మముల లోటు ఽ లెన్నొ కలవు,
అనుచు వచియించువారు, జఽడాత్ములె కద !
కలుగు లోకెందు సమబుద్ధి ఽ కొలఁదియైన ?

సాంఘికము.

పురుషునకు మూఁడుకాళుల ఽ ముసలికైన
విధురునకుఁ బెండ్లి తగుఁగాని ఽ వెలఁదికెపుడు
వయసుబానికి విధవకుఁ ఽ బరిణయంబు
తగదనెడు శాస్త్రపక్షపాతంబుఁ గనుఁడి.

2

ద్రవ్యపతియింట మరణమే ఽ తారసిలినఁ
బిలువకయె పోదు రెల్లరు, ఽ పేదయింట
పెండ్లియేయయ్యుఁ జుట్టాలు ఽ వేఁడఁబడియు
నరుగ రన్నిటికిఁ మూలఽమర్థమె కద!

3

దైవకైంకర్యమున దేవఽదాసియయ్యెఁ
బూర్వ మీనాఁడు కామాగ్నిఁ ఽ బొరలునరుల
దాసియైయుంట జాతికంఽతకును సిగ్గు
పడుపువృత్తికి నొకతెగ ఽ విడువఁ దగునె?

4

ద్రవ్యవంతులు కూటిపేఽదలను రొక్క-
మిచ్చి కొని రనుపేరు లేఽదేమొ గాని
పశుల నదలించి బెదరించి ఽ పనులుఁగొన్న
యట్టినేఁతలుఁ గన దను ఽ వవశమగును

5

కోటిబొంకులాడు కోమటిచే సీవి
సంతరించి సంతోసమున మనును
గాని సాధుజనుఁడు కాసువీసంబీయఁ
దృప్తిపడఁడు ధరణిదేవుఁ డౌర!

6

బహుళదుర్గుణపరివృత బ్రాహ్మణుండు
దానసంగ్రహణైకవిద్యాగురుండు
శ్రుతులఁ బరియింప నర్హుఁడు సుగుణవర్యుఁ
డురుయశుండగు శూద్రుఁ డనర్హుండు గాఁడు.

7

విధవయయ్యుఁ బ్రసవవేదన మృతిఁజెంద
స్వర్గపురికి దాని సాగనంపు
ద్రవ్యమున్నఁ, బేదరాల్ సాధ్వి దివి కేగఁ
దిలకమైనఁ గొనఁడు ద్విజుఁడయారె!

8

మేడిపండుజాడ మెలఁగెడి టకటొంకు
నాదరమున నజ్ఞులైనఁ గాంత్రు,
డాబులేనివాని దగ్గఱఁ జేర్పరు
ప్రజ్ఞఁగల్గునట్టి ప్రజలుఁ గూడ!

9

కల్లు సారాయి గంజాయి కైపుమిగుల
క్రోలి సోలెడి బంగుభాయీలు ద్రవ్య
వంతులుగ నున్నసభ గౌరవంబుఁ గాంతు,
రెద్దడింగుందు సుజనుల నెవరుఁ గనరు

10

ఇల నధర్మవిచేష్ట లెన్నెన్ని కలవో ?
అన్నియుంగల్గు ధనికుండె వన్నెకెక్కు—
సర్వసద్గుణసముపేత సాధుజనుఁడు
బీదఱికముకతంబునఁ బేరుఁ గనఁడు

11

సత్ప్రవర్తనమ్ము శౌచమ్ము లేనట్టి
బ్రాహ్మణుండు స్తోత్రపాత్రుఁ డగును
అవ్వియుండి పరహితాదృతిఁ గలమాల
వానిగాలి పీల్ప రానిదంట.

12

కడుపుదించుకొన్న కాంత నవీనంపుఁ
గళలఁ దళుకుబెళుకుఁ గలిగియున్న
నేఁటి నాగరకులు నీటులకుప్పొంగి
పెండ్లియాడి వెనుక వెతలఁ గంద్రు

13

ముక్కు మొగము గొనము ఽ చక్కనివైనను
పేదవారిబిడ్డ ఽ ప్రియము నిడదు,
క్రోఁతిమొగము పాడు ఽ గొనము గల్గిననైన
గొప్పవారిబిడ్డ ఽ మెప్పుఁ గూర్చు

14

బానిసతనంపు టుద్యోగ ఽ వాంఛఁ దవిలి
నేర్చి రాంగ్లము నాస్తుల ఽ నీటఁ గలిపి
తుదకు నుద్యోగమును లేదు ఽ బ్రదుకుకొఱకుఁ
జేఁతిపని రాదికం జెప్పె ఽ జీవరక్ష.

15

స్వకులవృత్తులు దోషదూ ఽ ష్యంబులయ్యె
జాతిహితధర్మతతి దు ఽ రాచారమయ్యెఁ
బెద్దలపథంబులును గొల్ల ఽ సుద్దులయ్యెఁ
ప్రకృతి వికృతిగ మార్చిరీ ఽ పంచజనులు

16

దుర్ధనికజన దుస్సహా ఽ దుర్వివేక
నిత్యనూతన దౌర్జన్య ఽ నిగళబద్ధ
దీనకర్షకలోక మెం ఽ తేనిఁ జావ
పెద్దలు స్వతంత్రమార్జింప ఽ పెనఁగుటేల ?

17

నీతియే లేక చదువులం । దిట్టయగుట
కన్నఁ జదువక నీతిసం।పన్నుఁ డగుట
యెంతయును మేలు నరున, క।డేలయన్న
వానిచే దేశ మభివృద్ధిఁ । బడయఁగలదు

18

విద్యతో జీవనోపాధి।వృత్తి కలుగఁ
గృష్ణపక్ష విరహిత పూ।ర్ణేందుఁ డగును
జీవనోపాధివృత్తితోఁ । జెలఁగ విద్య
లేమి రాహువు కబళించు । సోముపగిది

19

ప్రకృతి కనుయాయులై వేష।భాషలెల్ల
మార్చికొని భ్రష్టులై సత్య।మార్గవిముఖు
లై చరింతురు పైకి స।త్యరతులట్టు
లరయఁ జెఱుపన చేటలా । నరులు జగతి

20

మూలకందము సంసార।మునకు స్త్రీలు
స్త్రీలకుఁ విద్య నేర్పుట । శ్రేష్ఠమగును,
విద్యవలన వివేకమ్ము । వెలయుకతన
సముచితంబుగ నడుపు । సంసార మతివ

21

లంగరులముంచు వ్యాపారు లకు నపేక్షి
తార్థసిద్ధియు సత్య మార్గానుగామి
కీప్సితవిఘాతసంభూతి యేల! యిదియు
భగవదాదేశమో! లేక ప్రకృతిబలమొ!

22

ధనికునిఁ లుబ్ధునైనఁ బాతకునినైన
ఘోరదారిద్ర్యపీడితుల్ చేరవలయుఁ
చండమార్తాండ సునిశితో జ్జ్వలనతాప
భారతప్తులు మునిఁడి నేఁ జేరునట్లు

23

విశ్వములమ్రింగు తమబొజ్జ పెంచుకొఱకు
నగలికుల జేయుఁ బవలన కష్టకష్ట
మునకుఁ బాల్సేసి నెత్రుకండలు హరింపఁ
బనులుఁగూర్తురు వీరెపో దనుజులనఁగ

24

ప్రాజ్ఞతయె లేక యోగ్యతాపత్ర మొందు
యెటులొగాంచిన యవినీతుఁ డెవఁడొ యొకఁడు
బుడుతలకు విద్య నేర్పంగఁ బూనుకొన్న
నెన్నటికిఁ గడతేరునో కన్నతల్లి!

25

అన్నిసంస్థల కధ్యక్షు లైనవారె
తాముపల్కిన పల్కులఁ దప్పి స్వార్థ
పరత గుడుగుడుగుంచాల పగిది నడువ
నితరు లపమార్గమునఁ బోవు టేమివింత?

26

కూటికిని గుడ్డకును వాచి కోవిదాళి
యాత్మదేశాన నూరుపే రడఁగి చావ
నన్యదేశస్థు పండితమ్మన్యు నొకని
గౌరవించుట యాంధ్రుల కర్మమమ్మ!

27

ఎంతవాఁడైనఁ దమవాని సేవగింతు
రల్పుఁడయినను బరుఁడయినంత జనులు
బ్రహ్మరథమును బట్టఁగఁ బాఱుచుందు
రరరె! పొరుగింటి పుల్లకూరరుచి కాదె!

28

నాల్గుకాసులు చేరిన నాఁటినుండి
వంటవార్పుల పనులకుఁ బానసీండ్రు
వలసియుండుట కండలు బలుపుఁ జెంది
వంధ్యతకు రుజలకు స్త్రీలు పాలుపడిరి!

29

పాలికో! పస్సునకో! యీయఁ బడినభూమి
దున్నుకొని మనుబీదరైతునకు దానిఁ
దక్క నీకుండ లేని నింద లిడి ధనులు
వెతలనిడుదురు తమమాట వినని యంత

30

బక్కచేపలఁ బెద్దచేపలు భుజించు
కరణిఁ గడుఁబేదపడినట్టి పౌరుగువారి
నొక్కటిగఁ జేరి బల్లిదుల్ త్రొక్కఁగొనఁగ
యత్నమొనరింతు రిది నైజమయ్యె జగతి

31

పాలబుగ్గల మిసిమియు వచ్చిరాని
కురులు నవ్యక్తవాక్కులు గోచి కోక
గట్టఁ దెలియనిబాల్యముఁ గలశిశులకుఁ
బరిణయము సేయుపెద్ద లసురలు గారె!

32

ముక్కు కొనపచ్చలారని ముగుద నకట!
గృహాదరిస్థితభర్తృ దుర్గ్రహామువాతఁ
ద్రోయ సుఖమామె కెటులబ్బు ధీయుతులును
బలసమేతులు నగుసుతుల్ గలుగుటెట్లు!

33

శాస్త్రములఁ జూచి లౌకికచర్య లెఱిఁగి
బుధుల మనుకొన్న పురుషులె బుద్ధిఁదప్ప
నిఁక నుపజ్ఞత లేనినాతుకలు మగలఁ
గలిసి బాల్యాన సంసృతిఁ గడవఁగలరె!

34

సుగుణయుతుఁ డెందుఁ బుట్టిన నగుద్విజుండె
దుర్గుణుం డెందుఁ బొడమిన దూష్యకులుఁడె
కులముతో నేమి? గుణములు గలుగలేని?
అధివసించును గుణకర్మలందె కులము!

35

నాల్గుకాసులు గలిగిన నాగరకము
బలిసి పనిపాటులకు మేను వంగ దింత;
సోమరితనాన సాపాటు సాములగుట
హైందవుల కల్మిబల్మి రూపఱె నిజంబు.

36

సంకెలల దొంగ, యుచ్ఛ్వసనక జనుఁడు, వలను
పక్షి, ముకుఁద్రాటఁ బశువును బాధనొందు
నట్లు, ధనికులచే లోకు లనుభవింతు
రకట! కొసయూపిరాడని యాతనముల!

37

క్షీరముననుండి తెలుపును § వేఱుసేయ
వీలులేనివిధంబున § నాలుమగల
ప్రణయభావము విడఁదీయ § వలనుపడదు
అది త్రికాలములకు నబాధ్యంబుగాదె!

38

కన్నతలిదండ్రులెడ శ్రద్ధఁ § గననికతన
గురు లుదాసీనభావులై § పరఁగుకతన
భావినాయకు లనఁదగు § భరతసుతులు
విగతమతు లల్పశక్తులు § భీరువులును

39

ఇంతులకుఁ గోకలపయిని § సంతతిపయి
నగలపైనున్న యాకాంక్ష § స్వగృహాకృతుల
దేవభక్తిని దేశసం§సేవయందు
వెలయ నెంతయు లాభంబు § గలుగుఁగాదె!

40

ఎప్పు డేకత పెంపంది § యెల్లజనుల
యాదరముగాంచుఁ గనిపట్టి § నందుఁజేరి
తద్విధులకు గులాములై § దానినాయ
కులకొనర్త్రు సలాములు § గొందఱకట!

41

నూరుగురు పేదరైతుల ఽ నోటికూటి
పంటమేసెడు ధనికుని ఽ బత్తెనేని
బోలమువెడలింప శిష్టాస్మృఽతులకు వారు
పాత్రులగుదురు దౌర్భాగ్యఽవశతఁ గాదె!

42

ఐకమత్యవిహీనత్వ ఽ మలసుఁదనము
భౌతికేచ్ఛాపరాఙ్ముఽఖత్వమపనింద
దేవునకుఁ బెట్టుటయు భారఽతీయజనుల
సహజగుణములు గాన ఽ దాస్యమ్ము ప్రబలె!

43

బహుళశిష్యార్జనమ్మునఁ ఽ బలుకుబడియు
నర్థసంచయముచు హెచ్చి ఽ యైహికసుఖ
జీవనమునకు సాయమ్ము ఽ సేకుఱునని
గురువు లూరూరు వృత్తిమై ఽ తిరుగుచుంద్రు

44

వంచకుల మెఱమెచ్చులఁ ఽ బడయనెంచి
దండుగగు షోకులకు డబ్బు ఽ తగులబెట్టి
కడకుఁ దినుటకుఁ దిండియుఁ ఽ గట్ట బట్ట
లేక పెదపెద్ద సాహుకాఽర్లే! తపింత్రు

45

ఇంటనింటను గయ్యాళు । లుంటకతన
కంటికిం బచ్చనగు కల్పకములవంటి
బహుళసంసారములు చీలి । పాడువాఱె
చెట్టుకుం బుట్టకొకఁడయి । చెడఁగవలనె!

46

కన్నబిడ్డలరీతి దగ్గఱకుఁ జేర్చి
వేళవేళకుఁ దగుమేఁతఁ । బెట్టి ప్రేమ
మనిచి తుదకొకదినమున । మమతవీడి
గొంతుకోయుదు రల్పులు । జంతువులను.

47

అదను గనిపెట్టి వినయంబుఁ । గదురఁ జేరి
మ్రొక్కి వేఁడినఁ బనియగునె? । మూర్ఖు చెంతఁ
గఱకుఁ జూపక చెఱకును । నఱకి నమలి
పిప్పిసేయక రసము లభింపఁ గలదె?

48

సహజగుణమగు వంచన । మహరహంబుఁ
దమకు సహకారియగుచుండ । ధర్మపథము
మఱచి సత్యము విడిచి యమానుషముగ
మెలఁగి వణిజులు ధనులయి । చెలఁగుచుంద్రు.

49

వెఱ్ఱివేదాంతములు వ్యర్థఽభేషజములు
టక్కుజ్యోతిషములు మంత్రఽతంత్రములును
సోమరులఁ జేరి భారతఽభూమి యంద
లేమిడికిఁ గారణంబయ్యెఽ నేమి చెప్ప!

50

అబ్ధినీరము కల్లు హిఽమాద్రి నంజు
డయి ప్రభుత్వపుఁజట్టము ఽ లడ్డుపడక
స్వేచ్ఛ యొసఁగిన సంతృప్తిఁ ఽ జెందునేమొ?
మద్యపాయికిఁ గల్గిన ఽ మధుపిపాస.

51

ధనము దనయింట మూలుగు ఽ తరుణమందు
నపరిచితులును బరిచితు ఽ లటు చరింతు
రది తొలంగిన నందఱు ఽ నపరిచితులె?
ధనము తిందురొ? కఱఁగించి ఽ త్రావఁగలరొ?

52

క్రూరమార్గానుచరులముంఽగొంగుఁబసిఁడి
భయదహంతకులింటిఽకల్పద్రుమంబు
కలుషరాసులకొట్టానఁ ఽ గామగవియు
భాగ్యదేవత! సాధుల ఽ పాలిదగునె?

53

క్రుంగఁదీసెడు ఋణభార ៖ ఘోరరుజకుఁ
బాలుపడి దేశ మెంతయుఁ ៖ బ్రభ సెడంగ
నర్థమును దుర్వ్యయంబుగ ៖ వ్యర్థపఱచు
డాంబికుల తెల్వి వట్టి వేఁడబము కాదె !

రాజకీయము.

పామునోటను జిక్కు కప్ప యెటు లీఁగ
లను దినఁగ నెంచు ద్రావిడులకును జిక్కి
నౌత్తరాంధ్రులు మఱి పశ్చిమాంధ్రుల నిటు
జూపిడియొనర్ప నెటులాంధ్రరాష్ట్రమబ్బు ?

2

గుండెపైఁ బెట్టుకొని చేయి నిండుహాయి
నిదురఁ గైకొనుదినము లెప్డొదవునొక్కొ
నీచతమదాస్య శృంఖలానిబిడబద్ధ
కృశశరీరుల కీనాఁటి హిందువులకు

3

ఇహము నశియింపనీ పరమేటఁ బడని,
సత్యధర్మదయాదులుఁ జాటువడని,
ద్రవ్య సంపాదనైక కార్యమ్ము దప్ప
నేఁటిప్రభువుల కింకొక మాట లేదు.

4

ఉద్భవంబాది పరహింస యుగ్గుపాలు
బోలుచునన్నాళ్లె ద్రవ్యాశ పోఁతపాలు
తల్లిపా ల్ద్రావుభాగ్య మెందఱకుఁ గలదొ ?
ధర్మవిద్రోహ రాజ్యతంత్రజ్ఞులందు

5

రాజ రాజుల సర్వసామ్రాజ్య వైభ
వాళి యొక తెప్పపాటులోఁ గూలిపోయె;
అట్టి సంక్షోభమునఁ బ్రజ కెట్టి సుఖము
కలుగ నేర్చును బలితంపు సిలుగు గాక!

6

సంఘసంస్థలసభ్యత సంతరించు
నార్యు లాదర్శనీయ సమాచరణము
కలిగియుండనికతన జగంబునందు
నరులు తలకొక్క దారిఁబట్టి రిది నిజము

7

ఊహలన్నియుఁ గృత్రిమవ్యూహములకు
దారితీయుచు సంకుచితంబు దృష్టి
నెదుగఁ జేయంగ నార్యుల కెట్లు గలుగు
తేజుఁ గూర్చెడు స్వాతంత్ర్యదీప్తు లెడఁద!

8

పసుల మేఁతయు నిండారు పాడి పంట
లింటికగు నుపకరణము లిదకంటె
చులకనగు పన్ను సమతయుఁ గలుగు నెడల
రైతుబిడ్డ మఱేమి కోరంగలాఁడు!

9

మాతృసేవకు ధనమేని ఽ మానమేని
ప్రాణమేనియుఁ దృణలీల ఽ వదలవలయుఁ
దార్ష్ట్యచరితము దీని కుఽ దాహరణము
గాదె! యాతం డఖండవిఽఖ్యాతిఁ గనఁడె

10

పడుగు పేకలట్లుఁ ఽ బాలకపాలిత
సమరసంబు నెచట ఽ నమరు నచట
రాజ్యకోశసుస్థిఽరత్వమ్ముఁ బొనుపడు,
నట్లు గాకయున్న ఽ నగును వెతలు

11

దాస్యముద్రాక్షరములచేఁ ఽ దనరుచున్న
నసహనంపుఁ గథల్ గల ఽ హైందవాళి
పూర్వచారిత్ర మొంటరిఽపుణ్ విదేశ
జనులచేఁ జిక్కనద్ది సంఽస్కరణ మగునె?

12

ధర్మరతిమై నశించు హైంఽదవులయగతి
కత్వము గణించి ధార్మికఽకార్యవిముఖు
లగువిదేశీయు లీరాజ్య ఽ మధిగమించి
యాత్మజీవనలక్ష్యమ్ము ఽ నందఁగనిరి!

13

వేకువను లేచినదిమొదల్ ఽ వెఱ్ఱిమొఱ్ఱి
వాదముల నాడుచును బరఽభాగ్యజీవు
లగుచుఁ గర్మపరిభ్రష్టు ఽ లలసమతిని
దిరుగ దేశవిముక్తి యేఽసరణిఁ గలుగు ?

14

విషమమతములు భిన్నతాఽవిషయకములు
బలిసి సంపత్కళల విప్లఽవంబునకును
బతనమునకుఁ గతంబు లోఽకతన భరత
దేశదారిద్ర్య మెంతో వృఽద్ధిని వహించె

15

స్వపరిపాలనదక్షత ఽ సామ్యబుద్ధి
సర్వజాత్యైకమత్యము ఽ సాగఁ బ్రజలు
రాజ్యతృష వీడి చనుఁడని ఽ ప్రభుల వేఁడ
విడరు దయ్యాలువోలె దోఁపిడిని మరిగి.

16

చేతిపనులు లేక ఽ సేద్యంబు నేర్వక
“విద్య విద్య” యంచు ఽ వెఱ్ఱిపట్టి
నగరవాసమును ధఽనవ్యయమును జేసి
బడుగులగుట సిగ్గు ఽ భారతులకు!

17

వేఱొకఁడు వృద్ధినొందిన । వెన్నుఁ జఱచి
తన్నుకొనిపోవునేమొ యాత్మ । యశ మనుచు
వగచు పెద్దలస్వార్థైక । పరత చేత
భారతీయులకళ లెల్లఁ । బాడువాఱె

18

కించిదుద్యోగబలము నా । ర్జించినట్టి
యల్పబుద్ధులు రైతుల । నష్టకష్ట
సమితిపా ల్సేయుదురు వారె । తమకు నెపుడు
జీవరక్షకులంచు యో । జింపలేక!

19

బీదరైతులరక్తముల్ । పిండి పిండి
యాసవంబు లొనర్చి ద్ర । వ్యార్థు లకట!
పలుకుబడి పేరుగలుగు పె । ద్దలకు నిచ్చి
వారిసుతులందఁ జూచుట । పాడియగునె?

20

రాజ్యకాంక్షాతిపిశునభూ । రమణ ధాటి
కల్పమానవు లాగక । యాత్మబలము
గ్రుంగ సంక్షోభమంది రీ । గోడువాపి
విశ్వకల్యాణ మెవఁడు గా । వించునొక్కొ!

21

గౌరవాంచితపదములఁ గాంచఁ గోరి
దేశసేవకవేష మెంతే ధరించి
ప్రజలఁ గికురింపఁ జూతురు వంచకులగు
స్వప్రయోజనపరు లిది సాధుమత మె?

22

తమనిరంకుశచేష్టలఁ దాళ లేని
ప్రజలు మా కేక రాట్ప్రభుత్వంబె యింక
వలదు వలదని చాట! దేవళములందు
నందులంబలె నృపులు గూర్చుందురేల?

23

ప్రజకు విముఖతఁగూర్చు సూత్రములుగల్గు
దొరతనంబున నధికారెవరు లోకింత
లోకహితమెంచుమాత్రఁ గల్గునె ఫలంబు
బానిసపదాన్యగుణ మెంతవఱకు జరగు

24

జన్మపూర్ణహక్కు స్వాతంత్ర్య మన్నవార్థ
మొకఁ డొసంగఁడు దాని వేఱొకఁడు గైకొ
నంగఁ జాలఁడు కష్టార్జనమున నదియ
దొరకునప్పుడె! దాస్యపుఁదెఱయుఁ దొలఁగు

25

దుర్బలులపై బలిష్ఠులదోర్బలమ్ము
నకు జయం బాదినుండి యెంతయు నిజంబు
కాని యది శాశ్వతజయమ్ము గాదు తలఁప
దైవకృతధర్మసూత్రాళి దాఁటి చనుట!

26

ప్రబలసంతాపకరవిషవాయుశక్తి
గుములుగుములుగఁ బ్రాణులఁ గూల్చి యదియ
రణజయంబని పాలకాగ్రణులు మిగుల
విఱ్ఱవీఁగెద రిఁక ధర్మవిధు లెసఁగునె?

27

పలుకుబడి గల్గి ముందంజ వైచి జనుల
యాదరము గాంచుపక్షంబు నట్టె తెలిసి
కొంకకయె యందుఁ జొత్తురు గోడమీఁది
పిల్లులంబోని కొందఱు పెద్దలెపుడు

28

చండమారుతహతికిఁ బ్రజ్వలితమగును
కాఱుచిచ్చుల దీపమో యారిపోవు
నట్టు లీ రాజకీయవాతావరణము
బలయుతులఁ బెంచు బీదరైతుల నడంచు.

29

సత్కళావిదు లక్కట । స్వహితపరత
నితరులకు నాత్మవిజ్ఞాన । మీనికతన
భారతీయుల పూర్వ। కళారహస్య
వితతి నశియించెఁగా । యూరుఁబేరు లేక !

30

అనునిమేష మిసుళ్ళపో।ల్కిని మరణము
పొందుదురు పిఱికిజనులు । పోటుబంటు;
లొక్కసారియె చత్తురి । నిక్కమెఱిఁగి
వీరుఁడవు కమ్ము ! ముక్తికై । భారతీయ !

31

పశుబలము జూపి విపదబ్ధిఁ । బ్రజల ముంచి
యమితరాజ్యము చేకూర్చి।నంత నేమి ?
శాంతి శివసుందరంబు । లెసంగవేని
కాఱడవి కీడు మఱి వల్ల।కాటి జోడు !

32

కల్లబిరుదాలకయి ఘనుల్ । కన్నవారి
యడుగులకు మడుగులనొత్తి । యవ్విగాంచి
సురపతిపదంబునొందిన । కరణి సభలఁ
గులుకుదురు జనులను లెక్క । సలుపరింత !

33

ప్రజలొసంగిన సభ్యతాపదవి కూడఁ
దనమహోన్నతశక్తిచే నొనరెనంచుఁ
గుమతి దలపోసి జనులఁ గన్గొన నసహ్య
భావముంజూపు నిట్టిఁడు ప్రతిభఁ గనునె?

34

ఫలము గలదొక్కొ! బహుళనిర్బంధశాస
నములు నిర్మింపఁ బ్రజల మానసికవృత్తి
చక్కఁ బడదేని గాన సొచంద మెఱిఁగి
పూనుకొనఁ దగును జనప్రబోధమునకు

35

రాట్నము! సుదర్శనంబు, స్వారాజ్యకారి,
మానహీన జనావన దీనరక్ష,
క్షుద్రదారిద్ర్యదళన, ప్రాక్శుభచరిత్ర!
ఆర్యభూదాస్యశృంఖలహారి! నిజము.

36

పెట్టుబడిదారు లిడువెత కట్టి యేడ్చు
పాటకజనంబులొడ్చు కన్నీటివఱద
పాఱి పండించుచున్నది భరతభూమి
దుర్భరాత్యంతదారిద్ర్యదుష్ఫలంబు!

37

ధనమదాంధులయాధిపత్యమ్మునందు
ప్రజకు స్వాతంత్ర్యసౌఖ్యమ్ము స్వప్నవార్త
రైతువారతనమెప్పు డేర్పడునొ ? యపుడ !
యందఱకు సంపదయు స్వేచ్ఛయనఁ దెలియును.

38

ఉదధులున్నవి ప్రజఁ దిన నుప్పు లేదు
అడవులున్నవి పసుల కాహారమసదు
పాఁడిపంటలు గల వసుభవము సున్న
యెఱుకఁ గల దాత్మబలమిల్ల హిందువులకు.

39

ఒకరిపైఁ బెక్కురాధార మూనియుంట !
యాచనకుఁ బూనుపని దొంగ లధికమగుట !
సిగ్గువీడి ఋతేతర జీవులగుట
భారతీయులదారిద్ర్యభరము హెచ్చె

40

ముందున నెనిల్చి యాదర్శపురుషులగుచు
గ్రామపునరుద్ధరణముకై కడఁగకుండ !
నెన్నిసంస్థలు నెలకొల్పి యెంతలేసి
సభల నొనరింపనదియెట్లు సఫలమగును !

41

చొక్కమగు చందనపుఁజర్చ సోపతాప
మాపుటయ గాక! తావి పెల్లదరఁ జేయు
నాయకు లొనర్చుపనులు దేశీయజనులఁ
జక్కఁ జేయుటయే గాక చాటునీతి.

42

హెచ్చుపదవులవారలు పుచ్చుకొన్న
లంచముల నేనిఁ గానుకలంచు నెంచి
పేదయుద్యోగులు గ్రహించు బిచ్చమైన
లంచములని వచించు టేలాటినీతి?

43

ఆంగ్లవిద్యాధికుల హాళాహాళికి జంకి
యాంధ్రులెల్ల బరాబరు లవఘళింప
మొదలిడిరి సహజమే గద! మొదటవచ్చు
చెవులకన్నను గొమ్ములు మివుల నేటు!

44

నెత్తురుంబోని చెమటలు నేల రాల్చి
పంటపండించు రైతుచేఁ బన్నులూడ్చి
యుడుపులకో? పడుపుఁజెలులకో? కుడుపులకునో?
ధనము వెచ్చింతు రీజమీందారు లేల?

45

కూటికిని గుడ్డకును దొడ్డ కాటకమ్ము
నష్టకష్టాలు జీవితమందు విసుఁగు
బానిసతనమ్ము నాజన్మఫలము ప్రజకు
భరతసంస్థానపతుల యేర్పడిని నేఁడు.

జిజ్ఞాస.

సహజమో! లేక దైవికశఽక్తియుతమొ!
యేమియో సృష్టిలో గుట్టు ఽ నెవ్వఁ డెఱుఁగుఁ
గాని యూహింప దీనికిఁ ఽ గారణంబు
గలఁ డొకండని మదిఁదోఁచి ఽ యలరుచుండు

2

పొత్త మాద్యంతముఁ జూచుఽబుద్ధి లేక
బహుళ శాస్త్రావలోడనఽప్రజ్ఞ లేక
అటనటం గొన్నిపంక్తు లఽప్పటికిఁ జదివి
బుధులు కొందఱు ఖండనఽములు లిఖింత్రు

3

వయసుఁదనమున వగలాండ్రఽప్రక్కఁ జేరి
ముద్దుముచ్చటలను బ్రొద్దుఽపుచ్చి తుదకుఁ
గాటికిం గాలుచాఁచిన ఽ కాలమందు
జతన మొనరింప భక్తి యేఽసరణిఁ గలుగు

4

కూటిపేదకు సంతతి ఽ గుంపె డొదవు
ధనికవరునకుఁ బుత్రసంఽతతియు లేదు
ఇట్టి విపరీతసృష్టి నీఽ వెందుకొఱకు
సలుపుదువొ? తల్లి! యెఱుఁగంగ ఽ శక్తుఁ డెవఁడు

5

పసరపున్నెలఁ గట్టిన పాపకృతికి
సద్వివేకిని సంపన్న సాధ్వియుబ్బు
ధర్మమతికిఁ గులక్రమోద్ధారకృతికిఁ
బ్రబల దుర్గుణదూషిత త్యాగియుబ్బు.

6

సత్యధర్మేతర క్రియాచరణమునను
వచ్చుధనమున నొకకొంత వెచ్చఁబెట్టి
యేదొ! జనహితకృతి చేసి యిటులో పేరు
లోకమునఁ గాంచ నెంతురు లోభిధనులు!

7

దమముగల్గుమునుల దాసుల నొనరించు
ననుభవించుకొలఁది యాసఁ బెంచు
పారమార్థికస్వభావంబుఁ దొలఁగించుఁ
గామమెంత తీఁపి గలదొ? కనుఁడి.

8

సకలశాస్త్రపరిజ్ఞానచతురుఁడేని
కామసందీప్తవహ్ని కగ్గమయి కాలు
శలభముంబలె, సహజవిజ్ఞానపటిమ
మున్న నేమాయె దృఢదీక్ష యొదవవలయు.

9

సకలజగదుపకారులఁ ఽ జంప నొంప
హంతకుల కిచ్చితివి ప్రీతి ఽ నమృతరసము
దీనలోకంబు దెసమాలి ఽ తిరుగసురుఁగ
నతికృపాత్ముల కిచ్చితి ఽ హాలహాలము

10

ఆశతోఁ గూడినది కాదె! ఽ యఖిలజీవ
సమితినాటక మీప్రపంఽచమునఁ గనఁగ
నట్లుగాకున్న నన్యోన్య ఽ మాశ్రయింపఁ
దగినపనియేమి కలదు? మిఽథ్యాజగమున.

11

తా రచించినగ్రంథ ముఽత్తమమటంచుఁ
జెరుఁగల బుధరాజికై ఽ వారములను
గాంచినంతన సరియె, తఽద్గతగుణములు
దోషములు లోకమున కింత ఽ తోఁపకున్నె ?

12

అమృతసమరసభరితంబు ఽ లమితవీర్య
పౌష్టికారోగ్యదములు నొఽపండ్ల వీడి
కృత్రిమపదార్థములఁ దిని ఽ త్రేఁపి వ్యాధి
పీడలకుఁ బాల్పడుదు రవిఽవేకిజనులు

13

ప్రబలశత్రువు మిత్రుఁడౌ; బనికిరాని
వస్తువేదైన మదిఁగూర్చువస్తు వగును;
వర్జనీయ ముపాదేయవస్తు వగును,
అవసరమదెంత విలువ గలట్టిదౌర!

14

ఎట్టిప్రశ్నకే నుత్తర మీయవచ్చుఁ
గాని సృష్టినిగూర్చిన దానికెట్లు
తృప్తికరముగ నుత్తర మిడఁగ నగును?
నీరధిఁ బిందువులను గణించు టెట్లు?

15

ధనమమరకుంట, బానిసతనము, జనుల
ప్రోద్బలము లేమిఁ, బరిహాసమును, ప్రభుత్వ
మెప్పు నుత్సాహ మొసఁగమి, నెల్లప్రకృతి
శాస్త్రపరిశోధనంబులు సన్నగిల్లె!

16

రైతులనుదోఁచు వర్తకప్రజకు మేలు
సకలజనహితకరసాధులకును గీడు
కలుగు; నిది యీశ్వరాదేశబలమొ? కాక
ఆత్మశక్తియొ? నైజమో? యరయుటెట్లు?

17

స్నానసంధ్యాద్యనుష్ఠాన।సమితి సలిపి
భగవదర్పితమని భుజిం।పఁ దలకొనంగ
మొదటికబళమె విషమయి । మోసగించు;
దైవసంకల్ప మెవ్వరు । దాఁటఁ గలరు ?

18

అంతరరివర్గదాసులై । యాత్మశిష్య
నిచయమునకుఁ గుతర్కముల్ । నేర్పి లోక
హితులపై కుసిగొల్పుచు । బ్రతుకునట్టి
గురులు ! గురులొక్కొ ? పాపవా।గురలు గాక !

19

ఆర్తరక్షణమెల్ల ధ।ర్మాళికిరవు
దీనజనముల యాపదఁ । దెలిసి వానిఁ
గడపి కాచుట కీడానె? । క్షాంతి దాంతి
సత్యకరుణా తపోదాన । శౌచవిధులు

20

స్వార్థభావం బసూయ కో।పం బశాంతి
యంతరరివర్గదాసత్వ । మనృతహింస
లడరు తాపసులెట్లు । బ్రహ్మర్షులైరొ ?
వారివాక్యము లెట్లు, స।ఫలములయ్యె ?

21

తల్లి ! నిను నమ్మి యున్నట్టి ॰ దాసకోటి
మూఁడుపూటల కొకపూట ॰ కూడు లేక
కుములుచున్నారు; నీదవు ॰ క్రమపరీక్ష
తొలుత నిటులుండునని చూపు॰దువె ? రవంత !

22

ప్రజకు నిండోలగమున ను॰పన్యసించి
యింటికింబోయి చెడుత్రోవ ॰ నంటితిరుగు
నార్యు లాదర్శమూర్తులై ॰ యమరకునికి
నాత్మ మతభావవిధులు కూ॰లాఱెపోయె !

23

సర్వసర్వంసహా॰భర్త ॰ సరస కరిగి
పూటబత్తెమ్ము యాచించు ॰ మూర్ఖుపగిది
నీశు సర్వజ్ఞుఁ జేరి నై॰హికసుఖములు
వేఁడుమానవుఁ డెంతయు ॰ వెడఁగుగాఁడె

24

సార్వభౌమపదంబె హ॰స్తగతమైనఁ
గోరినవి కోరినట్లు చే॰కూరియున్న
నేదియో యొకకొఱఁత చే ॰ నేడ్చు నరుని
యాసకెదితుద ? యదివీడు న॰తఁడె ఘనుఁడు

25

భోగమే కూడు; సైదోడె రోగసమితి;
మరణయాతనమె వియోగసరణి; నేఁటి
ప్రజల కింతకుమించి తోఁపదో? పార
మార్థికవిచార మిసుమంత యాత్మలందు.

26

మరణ ముత్తమకక్ష్యకు మార్పటంచుఁ
దెలిసియును మమకారంబుఁ దొలఁగఁద్రోయ
రకట! మానవులెంతటి యజ్ఞులొకద!
మోక్షమన చొడ్డికల్పక భూజమేమొ?

వివిధ విషయములు.

అనుభవజ్ఞాన మిసుమంత ఽ యైనఁ గనక
పూర్తిగాఁ దెల్విగ్రహియించు ఽ బుద్ధిలేక
కేవల గ్రంథవిషయాల ఽ దేవులాడి
యడలుచున్నారు నేటివిఽద్యార్థు లంబ!

2

నేటి విద్యావిధానముల్ ఽ నీతిమాపి
యంగబల బుద్ధిబలముల ఽ నపహరించి
భోగలాలసతం బెంచి ఽ త్యాగ మణఁచి
యిహపరవిదూరులను జేసె ఽ నెల్లవారి.

3

ఇహపరంబుల రెంటను ఽ నెలమి నొసఁగు
విద్యయే విద్య యగుఁగాని ఽ విత్తదాయి
యగుచుఁ గుక్షింభరత కుఽపాయంబుఁ జూపు
నంతమాత్రాన నది విద్య ఽ యనఁగఁ దగునె?

4

పృధివి, విద్యాధికారులు ఽ విద్యకెపుడు
నధికముగ నరులయి యుపాఽధ్యాయులకడ
లంచముల బలవంతాన ఽ లాగి బొజ్జ
పెంచి; రర్భకమేధస్సు ఽ పెంచరయ్యొ!

5

శబ్దసంగ్రహమిల్ల, శాస్త్రప్రసక్తి
నాస్తి, పూర్వప్రబంధ విజ్ఞానపటిమ
మరుదు, లౌకికబుద్ధియుఁ గఱవు, నేఁటి
కవులమనుకొను కొందఱకవుర! తగునె?

6

వంగచిత్రకళల్ హూణభంగిమలును
కొసరి చవిఁజూచి యనుకరింప సరియగునె
సిద్ధహస్తముఁ బ్రకటించు శిల్పకళలు
హాంపి, యమరావతి, యజంత నరసి బుధులు.

7

అంద ఉద్యోగులైన సేద్యం బొనర్చి
పంట పండించి బత్తె మెవ్వాఁడు గూర్చు;
ధనము దిగమ్రింగి నీరుఁద్రావి నతఁడార్తి
దీఱునే యించుకంత యెవ్వారికైన!

8

ఒకగతి పరాఙ్ముఖమున, వేఱొక్కరీతి
సమ్ముఖమ్మున, వర్తించు జనులకాత్మ
యనున దింతైనఁ దమకున్న దంచు విశ్వ
సింతురో? లేదొ? వీరె వంచింత్రు జగము.

9

ఇస్సి! వాఁడెంత వీఁడెంత యెఱుకయందు
నన్ను మించినవార లీనాఁడు గలరె?
యందు రొకకొంద ఱరయని యజ్ఞులకట!
కలఁడు సర్వజ్ఞుఁ డొకఁడను తెలివిలేక!

10

నాదు పేర్విన్నమాత్ర వెన్కకును బాఱు
నెట్టి రోగంబులైన, నింకేల శంక?
పంచబంగాళమయ్యె నీ వ్యాధి యిదిగొ?
యనుచు వదరుఁ గ్రియాశూన్యుఁ డైనవెజ్జు.

11

రోగసర్పంబుఁ గబళించి రూపుమాపఁ
జేయుసమయాన వైద్యులఁ జెంతఁ జేరి
నీవె! తల్లివి తండ్రివి దైవమంచుఁ
బొగడి పనిదీఱ నాతని మొగముఁ గనరు

12

పత్రికలఁ జేరువడుటకో! పదవులకునో!
ధనముకొఱకొ తాత్కాలికోత్సాహముననొ
యితరులు హసింతురనియొ సద్ధితులబోధ
నముననో చేరుదురు, నవోద్యమములఁ బ్రజ.

13

ప్రకృతిసిద్ధౌషధులఁ గాంచు । ప్రజ్ఞలేక
కృత్రిమపురసవిషముల । మ్రింగి యొడలు
చెఱచుకొననేల ? ప్రజలెల్ల । గుఱుతెఱింగి
కనుఁడి, యారోగ్యదేవతఁ । గన్నులార !

14

కడుగుతొట్టి, విశుద్ధమౌ । నెడప దడప
నెండఁ బెట్టుచునున్న నళ్లే యుపోష్య
విధుల నుదరంబు వాడ్చిన । వెజ్జుతోడ
నేమి కార్యము ? మందు లంకేల వలయు ?

15

కుడుచు వెంటనె, మూత్రమ్ము । విడుచుటయును,
నెడమప్రక్క పరుండుట । నెందుఁగాని,
మితవిధానము బట్టు, టీగతిఁ జరించు
వారి కారోగ్యభాగ్య మవ్వారిగాదె !

16

అలజడిం గూర్చి కక్షలఁ । గలుగఁజేసి
యాసఁజూపి నిరంకుశ । మంత జరపి
లంచములనిచ్చి యెట్లొ గడించుకొన్న
ఓటు, నోటు ? జనాళికి । రాఁటుఁగాక !

17

ధనముచేఁ గొన్న యోట్లతోఁ గొనినపదవి
నధివసించిన పెద్దల యాధిపత్య
మునకు లోనగుసంస్థల మూలమునను
ప్రజల కురిత్రాడుగాక, లాభంబుఁ గలదె?

18

రైతులకుఁ బన్ను తగ్గింతు, గ్రామమునకు
బాటవేయింతుఁ, ద్రవ్వింతు బావి, జనుల
కడవిపుల్లరి దీయింతు నంచు జన్ని
రోగులటు గొంద ఓట్లకై వాగుచుంద్రు

19

ప్రజలు వైద్యు నుపాధ్యాయుఁ బడవవాని
మంత్రసానిని దూతికన్ బనులు గలుగు
పట్లఁ బర్వెత్తి కాళ్ళైనఁ బట్టుకొంద్రు;
కార్యములు దీఱ వారి మొగంబుఁ గనరు.

20

పుట్టురోసము గలకోడిపుంజుగములఁ
బెంచి పురికొల్పి రణముఁ గల్పించి వాని
జయము, తమజయముగ, నపజయము తమదు
నపజయంబుగ నెంచు టొనార్యమతము!

21

ఆయమొకయింత పదియంత । లగువ్యయంబు
గలుగు సంసార మెట్టులు । గట్టుకెక్కుఁ
గాన నున్నంతలోననే । గౌరవముగఁ
గడుపవలె నాలుమగ లప్పు । వడక సరిగ

22

వాహనము రాదు, కనరారు । భటులు, దండ
మూనఁ, దురుపాశమునఁబట్టు । మోజ లేదు ;
శాసనము సేయలే, డార్వఁ । జనునె యుత్త
మర్ణుఁ గనుచోటఁ దానధ । మర్ణుఁ డడలి

23

పరమలోకోపకారు లెం । దఱు మహాత్ము
లవని సత్యప్రతిష్ఠ క । త్యంతదీక్షఁ
బ్రాణముల ధారవోయ; రా । మానితకృతి
జయముఁ గనుకీర్తి గాంధికె । జగతిఁ దక్కె !

24

బీదరైతులు కొట్లాడి । పెద్దలకడ
విన్నవింపఁగ నవ్వారు । వీరిసొత్తు
తగవుఁ దీర్పు నెపమున లు । ప్తం బొనర్త్రు;
"కంచెయే చేను మేసినఁ" । గలదె ? ఫలము !

25

సంతతానందరాజ్య మర్థింతువేని
పావనంబగు జీవిత భాగమెల్ల
దాతవై మనుము కాని, గ్రహీతవగుచు
నొక్క క్షణకాలమైనను నుండవలదు

26

భౌతికయుగంబు యంత్ర ప్రబంధమందు
ననృతహింసార్థికార్జనాధ్యాయములగు;
నాస్తికమత ప్రశంస గద్యమ్ము; దీని
సంస్కరింపఁగ నే కవీశ్వరుఁడు గలఁడొ ?

27

తలఁపునకుఁ దోఁచుభావముల్ దొలఁగనీక
వ్రాసితిని బ్రజకుపయోగ పడునటంచు
నొక్కఁడేని గ్రహించి మేలొందెనేని
శ్రమమునకు ఫల మంచెద సంతసింతు

(సశేషము)

(ఇది శ్రీనారునాగనార్య విరచితము)

ఓమ్. శాంతిః శాంతిః శాంతిః.

చెన్నపురి. వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1939.

సవరణములు.

పేజీ	పద్యము	తప్పు	ఒప్పు
విన్నపము7	8-వ పంక్తి	యీ	నీ
11	11	జరిగి	జరగి
19	42	మొఱఁగ	మొఱఁగు
21	19	సత్త్ర	సత్ర
23	58	దగిన వి	దగినవి
,,	,,	యువి	యివి
,,	59	వై	నై
28	5	పదము	పదవి.
36	4	గన	గనఁ
44	34	లేని	వేని.
45	40	నందు	యందు
46	42	మలసుఁ	మలసఁ
51	7	సంకుచితంబు.	సంకుచితంపు
52	10	బోనుపడు	బనుపడు
59	40	పునరుద్ధరణముకై —	పునరుద్ధరణకయి.
60	41	వెల్లదరఁ—	వెల్లడరఁ—
63	6	వెచ్చఁబెట్టి—	వెచ్చపెట్టి.
70	7	ద్రావి సత్తుధా.	ద్రావినత్తుధా
,,	8	జనులలాత్మ	జనము లాత్మ
73	19	బట్ట.	బట్టు